


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 14 మే 2025

పేజీలు 10





# భార్గవా 'అవినీతికి పచ్చజెండా'!

- తారా స్థాయికి చేరిన స్కానింగ్ స్కామ్
- అక్రమాలకు వారధులుగా స్టాంప్స్ డిఐజి కార్యాలయ సిబ్బంది?
- మంచి మౌనంతో లోలోన మేతలపై విమర్శలు
- ఉన్నవి లేనట్లుగా లేనివి ఉన్నట్లుగా జిల్లా కలెక్టర్‌కు తప్పుడు నివేదికలు
- ఇది జిల్లా యువ రిజిస్టర్ చుట్టూ బిగుసుకుంటున్న నిఘా ఉచ్చు

**అనంతపురం, మేజర్ న్యూస్**

**చూడడానికి ఆ సార్ చందమామ. మాటలు తేనె కంటే మధురం. ఉన్నతాధికారుల వద్ద ఆయన వ్యవహరించే తీరు అబ్బబ్బ మాటల్లో చెప్పలేం. పై స్థాయి అధికారులందరికీ నేనే వీర విధేయుడిని అన్నట్లుగా చెప్పకనే చెప్పినట్లు గా వ్యవహరిస్తాడు. అంతే ఇంకే ముంది ఆ శాఖ పై అధికారులంతా మనోడు చాలా మంచోడే అన్న భావనలో ఉన్నారు. అయితే ఆయన పరిధిలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో మాత్రం అన్ని చూస్తూ అపరిచితులను కార్యాలయం లోపల వెలుపల ప్రోత్సహిస్తూ ఆ భార్గవ అవినీతికి పచ్చజెండా ఊపేడా అన్నట్లుగా జిల్లా వ్యాప్తంగా ఆ శాఖలో చర్చ నడుస్తోంది. ఉదాహరణకు మచ్చుకు కొన్నింటిని పరిశీలిస్తే...**

**ప్రభుత్వ కార్యాలయంలో అపరిచితుల రాజ్యం...**

ఆ సారు పరిధిలోని జిల్లావ్యాప్తంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ విషయాలన్నింటినీ కాసేపు పెడితే ఒక అనంతపురం అర్బన్, పరిసర కార్యాలయాల ఆ శాఖ పరిధిలో అపరిచితులు బయట వ్యక్తులు అధికారుల కుర్చీలలో అది కూడా ఏసి గదిలలో తిష్టవేసి రాజ్యం ఏలుతున్నట్లుగా వ్యవహరించడం అక్కడి సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సమీపంలోని ఓ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఓ ముగ్గురు. అందులో ఓ ఇద్దరు దీర్ఘకాలికంగా 10 ఏళ్లకు పైబడి తిష్ట వేశారు. పలువురు రైటర్లతో మిలాఖత్ అవుతూ ఆ భూమి ఈ భూమి అనే తేడా లేకుండా ఏ భూమి అయినా సరే రిజిస్ట్రేషన్లను చేయించేస్తూ హవా సాగిస్తున్నారు. అదేవిధంగా అర్బన్ రామ్ నగర్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొందరు అపరిచిత వ్యక్తులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి కార్యాలయంలోని కొందరు సిబ్బందితో చేతులు కలిపి తారస్థాయికి స్కానింగ్ స్కామ్ ను తీసుకెళ్లారని తెలిసింది.

**తారా స్థాయికి స్కానింగ్ స్కామ్**

రిజిస్ట్రేషన్ సమయంలో ఆయా స్థలాలు భవంతులకు సంబంధించిన డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో స్కానింగ్ చేసి రికార్డ్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే అక్కడ ఉన్న ఓ

03



జవాన్ మురళి నాయక్‌కు

# యావత్ దేశం రుణపడి ఉంటుంది

## మురళి నాయక్ త్యాగాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు
- కుటుంబానికి అండగా ఉంటాము
- పార్టీ పరంగా రూ.25లక్షలు అందిస్తాం
- వీర జవాన్ కు ఘనంగా నివాళులర్పించిన..
- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

గోరంట్ల, మేజర్ న్యూస్ : దేశ రక్షణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీర జవాన్ మురళి నాయక్ కు యావత్ దేశం రుణపడి వుంటుందని మాజీ ముఖ్య మంత్రి వైయస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షు లు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో జవాన్ మురళి నాయక్ వీర మరణం పొందడం జరిగింది. జవాన్ కుటుంబం పరామర్శించడాని కి జవాన్ స్వగ్రామం ఐనా కల్లి తండా విచ్చేశారు. జవాన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జవాన్ తల్లితండ్రులు శ్రీరామ్ నాయక్ జ్యోతి బాయిలను పరామర్శించారు. అతి చిన్న వయసులోనే తన ప్రాణాలు లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి కోట్లాది భారతీయుల ఆదర్శంగా నిలిచి మహా వీరుడు మీబిడ్డ మరణించడం బాధాకరం అధైర్యం పడవద్దని అండగా ఉంటామని వారి ధైర్యం చొప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతు వీరాజవాన్ మురళి నాయక్ భారతజాతి రక్ష కోసం చేసిన త్యాగం మరువలేనిదని ఆయన ప్రాణాలు తిరిగి తీసుకొని రాలేకపోయిన ఆయన ఆశయాలు సాధించడానికి పాటు పడుతూ ఆ కుటుంబని ఆదుకోసడానికి పార్టీ పరంగా రూ. 25లక్షలు అందచేస్తామని

మిగతా 2లో

# సర్వేనెంబర్ 89లో హద్దులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు



- అక్రమంగా 12 సెంట్లు వంకపోరం భూమి రిజిస్ట్రేషన్
- సర్వే చేయకుండా భూమిని వదిలేసిన అధికారులు.
- రూ.లక్షల్లో ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలు.
- 12 సెంట్లలో అక్రమంగా నిర్మించుకున్న షెడ్లు

**అనంతపురం మేజర్ న్యూస్:**

అనంతపురం నగరంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపాన నిర్మలానంద నగర్‌లో సర్వే నెంబర్ 94 వంకపరం ప్రభుత్వానికి చెందిన రూ 10 లక్షలు విలువచేసే 12 సెంట్ల స్థలాన్ని అనంతపురం నగరానికి చెందిన మైత్రి ఆసుపత్రి యజమాని డాక్టర్ వీరభద్రయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని షెడ్లు నిర్మించుకున్నారు. 89 సర్వే నెంబర్‌లో భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించి తనకు న్యాయం చేయాలని మైత్రి ఆసుపత్రి యజమాని డాక్టర్ వీరభద్రయ్య రెవెన్యూ పోలీసు అధికా రులకు ఫిర్యాదు చేయడంతో. జిల్లా పోలీస్ యంత్రాంగం రెవెన్యూ శాఖ అధికారులు 89 సర్వే నెంబర్ సంబంధించిన భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి వెళ్లారు. 94 సర్వే నెంబర్లు అక్రమంగా వంకపరం ప్రభుత్వానికి చెందిన 12 సెంట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని మాత్రం సర్వే చేసి హద్దులు చూపించకుండా వెళ్లిపోయారు.. డాక్టర్ వీరభద్రయ్య అధిక మొత్తంలో ముడుపుల చెల్లించినట్లు సమాచారం.




## జవాన్ మురళి నాయక్‌కు యావత్ దేశం రుణపడి ఉంటుంది

▸▸ మొదటి పేజీ తరువాయి



తెలిపారు. మా ప్రభుత్వం వున్నపుడు విపత్తులలో మరణించిన సైనికుల కు ప్రభుత్వపరంగా 50లక్షలు ఇవ్వాలని జీఓ చేయడం జరిగిందని ఆ సప్రదాయని పాటించి వీరజవాన్ కూ రూ.50లక్షలు ప్రకటించినదుకు కూటమి ప్రభుత్వానికి జగన్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో అనంతపురం వైకాపా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషా శ్రీ చరణ్, ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ, రాజంపేట ఎంపి మిథిన్ రెడ్డి, ఎమ్మెల్సి మంగమ్మ, మాజీ మంత్రి శైలజనాథ్, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి, పెద్దారెడ్డి ప్రకాశరెడ్డి తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గుమ్మగట్టమండలం తీర్చిదిద్దుటకు వెళ్దాం



**గుమ్మగట్ట మేజర్ న్యూస్:** మంగళవారం గుమ్మగట్ట మండలం కేంద్రంలో సిరిగేదొడ్డి గ్రామపంచాయతీ యందు గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా డోర్ టు డోర్ చెత్త సేకరణను తనిఖీ చేసి గ్రామ ప్రజలకు బిన్ బ్యాగ్ సిస్టంను అనగా తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందచేయు విధానమును పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ ఎంపీడీవో జయరాములు, మరియు పంచాయతీ కార్యదర్శి కె వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ సలహాదారుడు రేవన్న,సచివాలయ సిబ్బంది హాజరు కావడం జరిగినది.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి రూ.20లక్షలు ప్రకటించాలి

### కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేసులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకు



న్న కౌలు రైతు కుటుంబాలకు రూ.20లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉరవకొండ మండల కేంద్రంలో కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక వారం రోజుల వ్యవధిలో ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్ మండలం లో ఇద్దరు ఉరవకొండ మండలంలో ఒకరు వజ్రకరూర్ మండలంలో ఒకరు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు వినడానికి మనసుకు చివుక్కు మంటుందన్నారు. పాల్తూరు గ్రామానికి చెందిన కౌలు రైతు బోయ సుధా కర్ గత మూడు సంవత్సరాలాగా కౌలుకు మిరప పంట సాగు చేసేవాడని లక్షలాది రూపాయలు అప్పులు చేసి ముందస్తు కవులు చెల్లించి సాగు చేస్తే ఆశించిన రీతిలో దిగుబడి రాలేదని ఆవేదనతో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో దిక్కుతోచక ఆత్మహత్య చేసుకున్నాడు అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన హరిజన ఎర్రిస్వామి, వజ్రకరూరు మండల పరిధిలోని వెంకటం పల్లి పెద్దతండా గ్రామానికి చెందిన సోమ్లా నాయక్ అనే రైతు వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేకనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వారం రోజుల వ్యవధిలోనే నియోజకవర్గంలో ఇద్దరు కౌలు రైతులు ఉరి వేసుకొన్నారు. ఇద్దరు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల వద్దకు వెళ్లి సమగ్ర విచారణ చేపట్టి సమగ్ర నివేదికను జిల్లా అధికారులకు పంపి ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మోపిడి రేణుమాకులపల్లి అధ్యక్ష కార్య దర్శులు సుంకన్న, సురేష్, రామ్మూర్తి, కౌలు రైతులు అశ్వర్థనారాయణ, ప్యాపిలి ఎర్రిస్వామి, వెలిగొండ, ఓబయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.





పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతరం టి.సి.వరుణ్ మాట్లాడుతూ.. దేశభక్తి.. దైవశక్తి ఒకటైన భారతదేశాన్ని నిలువరించడం

## దేశభక్తిని ప్రతిబింబించిన జనసేన జయహో భారత విజయ యాత్ర...

### జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో కుక్కే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..

### మార్మోగిన వెట్రి వేల్ మురుగన్ కి హరోం హర నామస్మరణ..

### శాస్త్రోక్తంగా మహా సంకల్ప అభిషేకం...

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** భారత ఆర్మీకి.. ప్రథమ సైనికుడైన ప్రధాని మోడీకి దైవ బలం మెండుగా చేకూరాలన్న సంకల్పంతో జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో తలపెట్టిన జనసేన జయహో భారత్ విజయ యాత్ర దిగ్విజయంగా ముగిసింది. మంగళవారం కుక్కే సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా మహా సంకల్ప అభిషేకాన్ని గావించారు. పూజా కార్యక్రమంలో ఎవరివల్ల సాధ్యం కాదన్నారు. అత్యాధునిక ఆయుధ బలం.. అత్యంత పటిష్ట మైన పౌరుషవంతమైన సైనిక బలగం... ప్రపంచానికి దిశా నిర్దేశం చేయగల సమర్ధుడైన ప్రధాని మోదీ కి మురుగన్ ఆశీర్వాదం ఉండాలన్న సంకల్పంతో జనసేన రాష్ట్ర అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏకకాలంలో ఆరు సుప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా తాము కుక్కే సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వెట్రివేల్ మురుగన్ కి హరోం హర నామస్మరణ ఆలయ ప్రాంగణంలో మార్మోగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు సాకే మురళి, శ్రీకాంత్ రెడ్డి, సాకే పవన్ కుమార్, మంజునాథ్, మణికంఠ, బాల్యం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, చొప్ప చంద్ర, సంజీవ రాయుడు, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, కమటం వెంకట్ నారాయణ, నగర కార్యదర్శులు లాల్ స్వామి, వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వీరమహిళలు చెక్కిరెడ్డి పద్మావతి, అనసూయ, సరిత మరియు నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేశ్ పర్యటన విజయవంతం చేయండి :ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఈ నెల 15, 16న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పర్యాటక విజయవంతం చేయాలని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణం సమీపంలోని అనంతపురం రోడ్డు మాసినేని స్కూల్ ఎదురుగా మంత్రి లోకేశ్ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ టిడిపి క్లస్టర్ బూత్ లెవెల్ కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొనున్నారు. మౌలిక ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టలన్నారు. ఈ సమావేశానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అయన సూచించారు. ఈ కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, టిడిపి నాయకులు ప్రతాప్, రాజా, గుత్తి సిఐ వేంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఈ మండలంలోని బేతాపల్లి గ్రామానికి విచ్చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ దిగు స్థలాన్ని మంగళవారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పరిశీలించారు. గ్రామ శివారులో రెన్యూ పవర్ సోలార్ ప్రాజెక్టు వారు ఈ నెల 15, 16వ తేదీ చేపట్టిన భూమి పూజ కు మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా భూమి పూజ జరుగు పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. టిడిపి నాయకులు దగ్గర ఉండి ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. పర్యటనకు సంబంధించి పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్దివలి, రాజా రమేష్, ప్రతాప్, గోవర్ధన్ గౌడ్, తహశీల్దార్ డి ఓబులేసు, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, ఆర్ అండ్ బి అధికారులు సిఐ వేంకటేశ్వర్లు, ఎస్ ఐ సురేష్ తో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా పౌరాణిక పద్యాలను,. భక్తి గీతాలను ఆలపించిన కళాకారులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంథాల యాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా గుంతకల్లు శాఖా గ్రంథాలయం నందు కూడా ఘనంగా నిర్వహించబడుచున్నవి. మంగళవారం గుంతకల్లు గ్రంథాలయాధికారి పి కమ్మన్న వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాకారుల దినోత్సవము సందర్భంగా స్థానిక కళాకారులను ఆహ్వానించి సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా స్థానిక కళాకారులు రిటైర్డ్ తహసీల్దార్ ఈఓ రాము దును, మరో కళాకారుడు రంగారెడ్డి, రిటైర్డ్ రైల్వే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీధరన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన కళాకారులు పిల్లలకు పౌరాణిక పద్యాలను మరియు భక్తి గీతాలను ఆలపించి సభను అలరించారు. అనంతరం సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీధరన్ చే చిత్రలేఖనములో మెలకువలు నేర్పించడమైనది. అదేవిధంగా తెలుగు భోధన శిక్షకులు కళ్యాణ్ చేత పిల్లలకు తెలుగు వ్యాకరణము చదువుట రాయుట నేర్పించడమైనది. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కమ్మన్న మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవల యందు ఈ వేసవి శిక్షణ శిబిరాలు పిల్లలకు ఎంతగానో ఉపయోగ పడతాయని తల్లితండ్రులు పిల్లలను ఈ శిక్షణ శిబిరా నికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమం నందు గ్రంథాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంథాలయంధికారిణి, సిబ్బంది సి.రాము పాఠకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన వి మౌనిక (28) బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతి చెందిన యువతి తండ్రి వన్నూరు స్వామి తెలిపిన వివరాలు మేరకు వి మౌనిక హిందూపురం కి మెయిల్ ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వర్తిస్తుండేదని, పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ డీఎస్సీ పరీక్షలకు చదువుకునేదని, అనంతపురం నుంచి గత నెల 29వ తేదీ కంపెనీ విధులకు అదే కంపెనీ బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందికి పడిందని తలుకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్య పరీక్షలకు బెంగళూరు ఆస్పత్రి తరలించిగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందిందని అన్నారు. తమకు న్యాయం చేయాలని మృతురాలు తల్లిదండ్రులు వన్నూరు స్వామి దుర్గమ్మ కంపెనీ అధికారులకు విన్నవించుకున్నారు.

# భార్గవా "అవినీతికి పచ్చజెండా"!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇద్దరు సిబ్బంది స్కానింగ్ పత్రాలను పూర్తిగా స్కానింగ్ చేయకుండా ఒకటి రెండు పేపర్లను చేస్తూ వదిలేస్తుండటమే ఇక్కడ అసలైన స్కామ్. ఏదో ఒక సందర్భంలో ఆ పత్రాలు కావలసి వస్తే ఆ భూ యజమానికి ఇక్కడి సిబ్బంది చుక్కలు చూపిస్తూ రూ, లక్షల్లో లెక్కబొక్కు తున్నారని తెలిసింది. ఇలా మొత్తంగా దాదాపు 16 మంది తాత్కాలిక ఉద్యోగుల మాటున అపరిచితులు రాజ్యమేలుతున్నట్లు తెలిసింది. ఇంతే కాదు సుమీ అన్నిటికీ తాను నిజాయితీగా అని చెప్పుకునే మన జిల్లా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారి జిల్లా కలెక్టర్‌కే తప్పుడు నివేదికలు పంపుతున్నారంటే మీరు నమ్ముతారా. వాస్తవానికి రామ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక ఎస్సీ రిజర్వుడ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఉంది. అయితే ఆ ఉద్యోగం లేదని, సంబంధిత జీవో ఉన్న ఆ జీవో అందుబాటులో లేదని జిల్లా కలెక్టర్‌కు ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా జిల్లా కలెక్టర్ కు ఇక్కడి జిల్లా అధికారి కాకమ్మ కథలు చెబుతున్నారని తెలిసింది. జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి ప్రమేయంతోనే దాదాపు 1000 డాక్యుమెంట్లకు పైగా ఒక సైడ్ స్కానింగ్ చేసి మరో సైడ్ వదిలేసి పెద్ద స్కామ్ కు పాల్పడ్డారని తెలిసింది. ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి ఆఫీసులోని ఫిరోజ్ ఖాన్ శ్రీనివాసులు అనే ఓ ఇద్దరు ఉద్యోగులు అక్కడి ఉన్నతాధికారి పేరును కూడా విరివిగా వాడేస్తూ ఓ రేంజ్ లో అవినీతికి పాల్పడుతున్నారని తెలిసింది. ఆ వివరాలన్నింటినీ, ఉద్యోగులుగా ఆ శాఖలో అవతారమెత్తిన ఆ అపరిచితుల వివరాలను , ఆ యువ జిల్లా రిజిస్టర్ అవినీతి లోగొట్టును అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఆ శాఖలో భార్గవ అవినీతికి ఏ విధంగా చర్యలు తీసుకోకుండా ఆమ్యామ్యాలతో పచ్చ జెండా ఊపుతున్నాడు అన్నది మరో కథనంలో "మేజర్ న్యూస్" వివరించే ప్రయత్నం చేస్తుంది.

## వికలాంగుడని చూడకుండా ఆర్థికంగా దెబ్బతీసి వెళ్లిపోయిన భార్య

### నా భార్యపై కేసు పెట్టండి...

### ఎస్పీ కు ఫిర్యాదు చేసిన వికలాంగుడు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వికలాంగుడు అని చూడకుండా ఆర్థికంగా అతన్ని ఇబ్బందులకు గురిచేసి భర్తకు చెప్పకుండా పుట్టింటికి చెక్కేసిన భార్య ఇది ఎక్కడో జరగలేదు. అనంతపురం జిల్లా బెలుగుప్ప గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే అతను ఒక వికలాంగుడు అతని పేరు షేక్ ఇబ్రహీం ఫయాజ్ అతని ఊరు అనంతపురం అతనికి తల్లిదండ్రులు ఒక తమ్ముడు ఇద్దరు అక్కచెల్లెళ్ళు ఉన్న కుటుంబం అందులో పెద్దవాడైన ఫయాజ్ రెండు సంవత్సరం వయసులో పోలియో సోకి కుడిచెయ్యి ఎడంకాలు బలహీనంగా పడి, అప్పటినుంచి వికలాంగుడిగా ఉంటున్నాడు, ప్రస్తుతం అతను బెలుగుప్ప ఎంపీడీవో ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ బెలుగుప్ప గ్రామంలోని నివాసం ఉంటున్నాడు. అతనికి గుంటూరు జిల్లా తెనాలికి చెందిన షేక్ షబానాతో వివాహము జరిగింది. బెలుగుప్ప గ్రామంలో బాడుగ ఇంటిని తీసుకొని ఆ ఇంటిలో కాపురం ఉండేవారు అయితే అతని భార్య వివాహం అయినప్పటినుండి తన జల్సాల కోసం డబ్బులు ఇవ్వమని వేధిస్తూ ఉండేదని, తనకి కావాల్సిన డబ్బులు ఇవ్వకపోతే వికలాంగుడు అని చూడకుండా చిత్రహింసలు చేసేదని లేనిపోని మాటలతో కించపరిచేదని ఈ క్రమంలో అనంతపురంలో ఉన్న తన సొంత ఇంటిని 40 లక్షల రూపాయలకు మరియు వెంచర్ అనంతపురం టౌన్ లో ఉన్న ప్లాటును 7లక్ష రూపాయలకు అమ్మించి ఆ డబ్బులను భార్య పుట్టింటి వారికి పంపించిందని, అంతేకాకుండా 2023 డిసెంబర్ లో నాభార్య షబానా అక్క జరీనాకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో 30 లక్ష రూపాయలు పర్సనల్ లోన్ తీయించి ఇచ్చిందని నాకు సదరు పర్సనల్ లోన్ గత సంవత్సరం 2024 ఫిబ్రవరి నెల నుండి నా సాలరీ నుండి 60 వేల రూపాయలు కట్ అవుతున్నదని, సుమారు పది రోజుల క్రితం ఏప్రిల్ 28వ తేదీ రాత్రి పది గంటల సమయంలో సంసార విషయంలో గొడవ పడిందని, మరుసటి దినము ఏప్రిల్ 29వ తేదీ న అక్క ను మరియు ఆమె తల్లిదండ్రులను అందరిని బెలుగుప్పకు పిలిపించుకొని, నేను సాయంత్రం డ్యూటీ ముగించుకొని ఇంటికి రాగ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో నా భార్య షబానా అక్క జరీనా మరి ఆమె తల్లిదండ్రులు నాతో గొడవ పడుతూ ముగ్గురు నీవు ఒక వికలాంగుడువి నీకు కాళ్లు చేతులు సరిగా పనిచేయవు నిన్ను మేము ఏమైనా చేయగలం అంటూ ముగ్గురు బెదిరిస్తూ, నన్ను కాళ్లు చేతులు తో కొడుతూ నా భార్య, అక్క మరియు ఆమె తల్లిదండ్రులు నా సొంతం (ఆరు లక్షలు ఖరీదైన) కారు, నా భార్య కోసం తెచ్చిన( ఐదు తులాల బంగారు)తో మరియు ఇంటి సామాన్లు నాకు సంబంధించి సర్టిఫికెట్లన్నీ తీసుకొని తెనాలికి వెళ్లిపోయిందని, వివాహం అయినప్పటి నుండి నా తల్లితో గాని నా తమ్ముడు కానీ నా అక్క చెల్లెలు గాని ఫోన్ చేయకుండా అడ్డుకునేదని, నన్ను వికలాంగుడని కించపరిచి, నన్ను ఆర్థికంగా దాదాపు (88 లక్షల రూపాయలు) దెబ్బతీసి నన్ను కాలు చేతులతో కొట్టి శరీరకంగా మానసికంగా చిత్రహింసలు పెట్టిన నాభార్య ఆమె అక్క మరియు ఆమె తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలని ఎస్ఐ శివాకు ఫిర్యాదు చేయడమైనది.

## వైసిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిని కలిసిన కన్నారి ఉషారాణి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం రాయదుర్గం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు కన్నారీ ఉషారాణి విజయవాడ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వరదు కళ్యాణిని కలిసి వివిధ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రెస్ మీట్ విడుదల చేసింది. మంగళవారం విజయవాడలో వైసీపీ మహిళా విభాగం సమావేశంలో ఆమె పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరదు కళ్యాణి ని సజ్జల రామకృ ష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కాసేపు రాయదుర్గం నియోజకవర్గం గురించి చర్చించుకున్నారు. తమ నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎలా తమ గలాన్ని విప్పాలో అని చర్చించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వాన్ని ఎండగడతామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కన్నారి ఉషారాణి తెలిపారు.

## సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదు.

### సిఐటి రాష్ట్ర నాయుకుల కే. ఓబులు



**కూడేరు మేజర్ న్యూస్:** శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని సిఐటి రాష్ట్ర నాయుకులుకె.ఓబులు తెలిపారు. మంగళవారం పీఏ బీరు డ్యామ్ లోని శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి ప్రాజెక్టు పథకంలో పథకంలో పనిచేస్తున్న కార్మికులతో సమ్మెలోకలిసి ఆయన మాట్లాడారు.వారి డిమాండ్ల కొరకు ఆరు నెలలు బకాయి జీతాలు 40 నెలలు ఈపీఎఫ్ చెల్లించేంతవరకు సమ్మె కొనసాగుతుందని దీనికి అధికారులు మూడుసార్లు హామీ ఇచ్చి కార్మికుల ను అన్యాయం చేశారన్నారు అందువలన చర్చలు విఫలము కావడంతో. సమ్మె కొనసాగుతుందని కార్మికులు తేల్చి చెప్పేశారు ఈ చర్చల్లో 200 మంది కార్మికులు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ సిఐటియు జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ స్వామి యూనియన్ కార్యదర్శి రాము ట్రెజరర్ వన్నూరు స్వామి నాగరాజు కొండారెడ్డి రామంజి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం



**గుత్తి, మేజర్ న్యూస్ :** విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తారని రాష్ట్ర సెక్రటరీ జనరల్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని గుత్తి ఆర్ యస్ సునామీ జాగనీ మాత పంక్షన్ హాల్ నందు రాష్ట్ర సెక్రటరీ రాఘవరెడ్డి అధ్యక్షతన మంగళవారం గుత్తి డివిజన్ 327యూనియన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా విద్యుత్ ఉద్యోగుల ఎదుర్కొంటున్నా సమస్యలు పెండింగ్ లో ఉన్న వాటి గురించి సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల సమస్యలు విన్న ఆయన సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా ఎనర్జీ సెక్రటరీ విజయానంద్, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. **కార్యవర్గ కమిటీ ఏకగ్రీవం :** గుత్తి డివిజన్ విద్యుత్ ఉద్యోగుల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర సెక్రటరీ రాఘవరెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్న నూతన కార్యవర్గ కమిటీలో భాగంగా గుత్తి డివిజన్ ప్రెసిడెంట్ గా లక్ష్మీ కాంత రెడ్డి, సెక్రటరీ గా శేషహెూలి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంజునాథరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు గుత్తి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా వెంకట్రామ రెడ్డి, ట్రెజరర్ రామాంజినేయులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా హంస వాహనోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. బహుళ పాడ్యమి మంగళవారం నారసింహుడు హంస వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు వేకువ జామునే స్వామివారి మూలమూర్తికి సుప్రభాత సేవ, మహాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించే వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై ఉంచి, భాజా భజంత్రీల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి హంస వాహనంపై ఉంచారు. ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ సాయి శ్రీనివాస్, సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరపగా, ఉభయ దాతలు ఆమిద్యాల వాస్తవ్యులు శ్రీ వేలూరు నారమ్మ మనుమడు రంగయ్య ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఆలయ తిరువీధుల వెంబడి ఊరేగించారు. స్వామివారు హంస వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తాదులు శ్రీవారిని దర్శించుకుని ఆయన ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, వేలూరు రంగయ్య, భార్య వేలూరు వనజాక్షి, వారి కుమారులు వేలూరు నరేంద్ర, హేమంత్ కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ దేశభక్తిని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలి

### జగన్మోహన్ రెడ్డి 25 లక్షలు అందించడం హర్షనీయం

### వైసిపి మారెన్న బ్రదర్స్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అణిచివే యడంలో మన జవాన్ మురళి నాయక్ దేశం కోసం తన ప్రాణాల్ని పణంగా పెట్టారు అలాంటి దేశభక్తున్ని మనమందరము ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారెన్న బ్రదర్స్ అన్నారు. ఈ సందర్భంగా మారెన్న మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరులోని భాగంగా పాకిస్తాన్లో జరుగు తున్న యుద్ధంలో భారతదేశం సైనికుడు జవాన్ మురళి నాయక్ మరణించడం దురదృష్టకరమని అన్నారు. పాకిస్తాన్ యుద్ధంలో ఉగ్రవాదులతో పోరాడుతూ మరణించడంతో ఎంతో బాధాకరమన్నారు. దేశం కోసం యుద్ధంలో మురళి తన ప్రాణాలను అర్పించడం చరిత్రలో ఆ కుటుంబంలో గుర్తు ఉంటుదన్నారు. మృతుడు వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. మురళి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ పరంగా 25 లక్షలు మురళి కుటుంబానికి ఇవ్వడం హర్షిస్తున్నామన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు భారతదేశం ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మారెన్న బ్రదర్స్ తిమ్మప్ప నాగరాజు రామన్న పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రూ.8,52,178లు గల సీఎంఆర్ఎఫ్ చెక్కులందించిన ఎమ్మెల్యే



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన 19మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇది 14వ విడత రూ.8,52,178లు విలువ గల సీ.ఎం.ఆర్.ఫ్ అందిస్తున్నామని, ఇప్పటివరకు మొత్తం కోటి 63 లక్షల రూపాయలు సీఎంఆర్ చెక్కులు అందించమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత సాయం మన నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు అందించిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్సెల్ రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, డాక్టర్ పత్తి హిమబిందు, ఆమ్లెట్ మస్తాన్, పాల మల్లికార్జున మరియు గుంతకల్లు పట్టణ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## మోడల్ డీఎస్సీ పరీక్ష ను సద్వినియోగం చేసుకోండి

- శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ గోడ పత్రికలను గుంతకల్లు శాసనసభ్యులు జయరాం చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు డిఎస్సీ అభ్యర్థుల కోసం ఈ నెల 24వ తేదీన మన గుంతకల్ నందు మోడల్ డీఎస్సీని నిర్వహించడం చాలా గర్వకారణమని, అభ్యర్థులందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకొని పోటీ పరీక్షల్లో విజేతలై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ రాయడానికి ఇలాంటి మోడల్ పరీక్షలు రాయడం శుభపరిణామం అని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతని దృష్టిలో ఉంచుకొని ఈ మెగా డీఎస్సీని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి రాయల్ రంగ మాట్లాడుతూ మా సంస్థ నిర్వహించే ఈ మోడల్ డీఎస్సీను అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో జరిగిపోయే డీఎస్సీ ఉద్యోగాలకు ఎంతగానో దోహదపడుతుందని అనేక పోటీ పరీక్షలకు తయారుచేసిన మేధావులు ప్రొఫెసర్ చేత ఈ మోడల్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని తయారు చేయించడం జరిగిందని మోడల్ పరీక్షల్లో మొదటి 10 ర్యాంకులకు నగదు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. మోడల్ పరీక్షకు సంబంధించి ఫోన్ మరిన్ని వివరాల కొరకు ఫోన్ నెంబర్ 9885262354 కు సంప్రదించాలని తెలిపారు.

## జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంక ట శివుడు యాదవ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్గా ఎన్నుకున్నందుకు మంగళవారం గుంతకల్లు పట్టణము ముస్లిం మైనార్టీ నాయకులు గుత్తి నందు వెంకట శివుడు యాదవ్ స్వగృహమునకు వెళ్లి ఆయనకు శాలువాలు, పూలమాలలు మరియు స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గుజరి మహమ్మద్ కాజా, టెంకాయల యూసుఫ్ కే వలీ భాష, షేక్ ఫజులు, పప్పూరు మహబూబ్ బాషా, శిల్పి భాష, వి.రహమతుల్లా, కార్పెంటర్ వలి మరియు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





- కాట్ బుకింగ్ పేరిట కర్కశ వసూళ్లు...
- లేడీ బాస్ చెప్పినంత మొత్తం చెల్లించలేక
- విలవిల్లాడుతున్న గ్రామీణ తల్లిదండ్రులు...
- గతంలోనూ ఓ తల్లి ఆక్రందన
- వెలుగులోకి రాని తల్లుల కన్నీటి వెతలు ఎన్నో
- బాహాటంగానే వాపోతున్న పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు





# ఈ క్యాంపస్‌లో కాసులే కాదు.. కన్నీళ్లూ కురుస్తాయి..



ఈ క్యాంపస్‌లో కాసులే కాదు కన్నీళ్లూ కురుస్తాయి..!! ఔను..

**మీరు చదువుతున్నది ముమ్మాటికీ నిజమే. తాము కూలి నాలి చేసి అయినా పిల్లలకు ఉన్నత చదువులు చదివించాలన్న గ్రామీణ ప్రాంత తల్లిదండ్రుల కలలే ఈ కార్పొరేట్ 4వ క్యాంపస్ కు ప్రధాన ఆదాయ వనరు. ఎలాగైనా తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించి అత్యుత్తమ విద్యను అందించాలని పరితపిస్తున్న తల్లిదండ్రులు అనంతపురంలోని ఈ క్యాంపస్ కు వరస కడుతుంటారు.**

అనంతపురం విద్య మేజర్ న్యూస్

ఎలాగైనా తమ పిల్లలను ఇక్కడే హాస్టల్‌లో ఉంచి చదువు చెప్పించాలనుకున్న తల్లిదండ్రులు ఇక్కడి లేడీబాస్ హుకుంతో కన్నీటి పర్యంతమవుతున్న ఉదాంతాలు ఎన్నో ఎన్నెన్నో..!! ఔను పేరెన్నికగన్న ఈ విద్యాసంస్థల్లోని నాల్గవ బ్రాంచ్‌తో పాటు మిగిలిన రెసిడెన్షియల్ బ్రాంచ్ హాస్టళ్లను కూడా ఈ మేడమే డీల్ చేస్తారు. డేస్కాలర్ కంటే రెసిడెన్సి లోనే విద్యాసంస్థలకు సహజంగా ఆదాయం అధికంగా వస్తుంటుంది. అయితే లేని డిమాండ్ ఉన్నట్టుగా చూపి.. మీ పిల్లలకు ఇక్కడి క్యాంపస్ హాస్టల్ లో కాట్ బుక్ కావాలంటే దాదాపు రూ 50 వేల వరకు ముందస్తుగానే చెల్లించమని కరాకండిగా చెబుతున్నారు. ఇక్కడి లేడీ బాస్ చెప్పినంత మొత్తం ఒకేసారి చెల్లించలేక అనేకమంది తల్లిదండ్రులు ఆర్థిక సమస్యలతో అప్పుల ఊబిలో కూరుకుపోయి విలువిలాడుతున్నారు. గతంలోనూ ఓ రైతు కుటుంబానికి చెందిన విద్యార్థిని తల్లి ఆక్రందన అప్పుడు అక్కడే ఉన్న వారందరినీ చెల్లించి పోయేలా చేసింది. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఆ విద్యార్థిని తల్లికి అండగా నిలిచి క్యాంపస్ ప్రతినిధులతో వాగ్వివాదానికి దిగాడు. దీంతో తాత్కాలికంగా దిగివచ్చిన సిబ్బంది కొంత మొత్తం చెల్లించుకుని కాట్ రెన్యువల్ చేశారు. ఇలాంటి సందర్భాలు అనేకం ఉన్నాయి. ఫీజుల కర్కశ వసూళ్ల విషయంలో ఆ రైతు కుటుంబానికి చెందిన తల్లి ఆక్రందన మాత్రమే కాదు వెలుగులోకి రాని తల్లుల కన్నీటి వెతలు ఎన్నో ఉన్నాయని గతంలో ఈ విద్యాసంస్థలో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులు బాహాటంగానే చెబుతున్నారు. మరి ఫీజుల దాహంతో తల్లిదండ్రులను ప్రత్యక్ష వేధింపులకు గురి చేస్తున్న ఇలాంటి విద్యాసంస్థల యాజమాన్యాల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో మరింత చెలరేగిపోతున్నారన్న ఆరోపణలకు విద్యాశాఖ అధికారులే సమాధానం చెప్పాలి. మరి ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందిస్తారా లేక ఎప్పటిలాగే గ్రామీణ ప్రాంత తల్లిదండ్రుల కన్నీటి గాథలు చూసి చూడనట్టు వదిలేస్తారా..?

# సొంతూరులో పరిశ్రమలు పెట్టండి

- రొద్దంలో 59.37 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు భూమి పూజ
- ఎంఎస్ఎంఈ పార్కులతో ప్రతి ఇంటి నుంచి ఓ వ్యాపారవేత్త
- ఇదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్న మంత్రి సవిత
- అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు
- జగన్ హయాంలో పారిశ్రామికంగా కుంటుపడిన ఏపీ : మంత్రి సవిత







పెనుకొండ రూరల్ మేజర్ న్యూస్ :

ఎక్కడెక్కడో పరిశ్రమలు ఏర్పాటు చేసే బదులు సొంతూరులో కంపెనీలు పెట్టండి.. మన ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములవ్వండి.. అని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, యువతకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారని మంత్రి తెలిపారు. రొద్దంలో 59.37 ఎకరాల్లో ఏర్పాటు చేయబోతున్న ఎంఎస్ఎంఈ పార్కుకు మంత్రి సవిత మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీని పారిశ్రామిక హబ్ గా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు.రొద్దంలో 59.37 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### తొలి దశలో 20 ఎకరాల్లో...

రొద్దం ఎంఎస్ఎంఈ పార్కులో తొలి దశలో 20 ఎకరాల్లో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. 115 పరిశ్రమలకు ఏడు సెంట్ల చొప్పున భూ కేటాయింపులు చేస్తున్నట్లు వెల్లడించారు. రూ.7 కోట్లతో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులైన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, యువకులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి కోరారు.

### సొంతూర్లో పరిశ్రమలు పెట్టండి...

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా రూపురేఖలే మారిపోయాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, యువత ఎక్కడో పరిశ్రమలు ఏర్పాటు చేసే బదులు, సొంతూర్లోనే కంపెనీలు ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కులు ఎంతగానో దోహదపడతాయన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు.

### చంద్రబాబు రాకతో పారిశ్రామిక రంగానికి ఊతం

గత వైసీపీ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసిందని మంత్రి సవిత మండిపడ్డారు. జే ట్యాక్స్ చెల్లించాలంటూ పారిశ్రామిక వేత్తలను వేధించారని, ఫలితంగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అధికారంలోకి రావడంతో, పారిశ్రామిక రంగానికి ఊతమొచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి బోనాలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :భక్తుల పాలిట కొంగు బంగారమైన గంగమ్మ తల్లి కి మంగళవారం నంబులపూలకుంట గ్రామస్తులు అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. గ్రామంలో గంగమ్మ తల్లి జాతర కొనసాగుతుంది. గ్రామస్తులు అందరూ కలిసి ఊరేగింపు తో గంగమ్మ తల్లి కి బోనాలు సమర్పించిన ప్రత్యేక పూజలు చేర్చారు. అడుగడుగునా అమ్మవారికి బోనాలు, మంగళ హారతులు పట్టి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం కోసం అమ్మవారి ఆలయం ఎదుట మహిళలు వరపడారు. సంతానం ప్రసాదించమని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. తమ కష్టాలను తొలగించి సుఖశాంతులు ప్రసాదించమని కోరుతూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అమ్మవారి ఆలయాల్లో బుద్ధ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సకాలంలో వర్షాలు పడి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

## 19న ఎంపీపీ ఎన్నిక : ఎంపీడీవో



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఈనెల 19న ఎంపీపీ ఎన్నిక నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 27న ఎంపీపీ ఎన్నికలు నిర్వహిం చగా కోరం లేక ఎంపీపీ ఎన్నికలు వాయిదా పడడం జరిగిందన్నారు. ఈ నెల 19న ఎంపీపీ ఎన్నిక నిర్వహించాలని కలెక్టర్ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. కావున ఎంపీటీసీ సభ్యులకు ఎంపీపీ ఎన్నికపై సమాచారం అందిం చినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

## గడ్డివామి దగ్ధమైన ఘటనలో నాయకుల ప్రమేయం లేదు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని లక్ష్మంపల్లి లో గత రెండు రోజుల క్రితం గడ్డివామీని కాల్చివేసిన ఘటన వైకాపా నాయకులు ప్రమేయం లేదని మంగళవారం బాధితుడు చిన్న సుబ్బయ్య ఆరోపించారు. గడ్డివామును కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మాత్రమే కాల్చివేశారని పోలీసులకు కూడా సమాచారం అందించం తప్ప ఇందులో ఒకరి ప్రమేయం ఉందని చెప్పలేదని ఇది ఎవరు చేశారో తెలియదని చిన్న సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలి

### - నియోజకవర్గ ప్రత్యేకాధికారి నాగేశ్వరారావు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఎల్డీఓ నాగేశ్వర రావు ఆదేశించారు. మండలంలోని ఆవులదట్ల గ్రామంలో మంగళవారం ఉదయం ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన రూ.305 ల కూలీ పడే విధంగా పనిచేయాలని కూలీలకు సూచిస్తూ, అదేవిధంగా కూలీలకు పనులు కల్పించాలని ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్ లను ఆదేశించారు. మండలంలో ప్రతిరోజూ 4,500 మంది పనులు కల్పించాల్సి ఉండగా 3,512 మందికి పనులు కల్పిస్తున్నారని తెలిపారు. ఆలెక్కల ప్రకారం ప్రస్తుతం 74.54 శాతం కూలీలు పనులకు వస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఫారంఫండ్స్. డకౌట్ ఫండ్, బౌండరీ ట్రెంచ్, మినీ అమృత్ సర్ వర్క్ లాంటి పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి పనులు జరిగే ప్రాంతాల్లో నీడ ఏర్పాటు చేయాలని, వడదెబ్బతగలకుండా ఓఆర్ఎస్ పాకెట్లు, నీరు అందుబాటులో ఉంచి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండన్న, ఏపీఓ దేవరాజ్, ఈసీ నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం జగన్

### రోడ్డు మార్గంలో కాన్వాయ్ ఆపి..తలమర్ల సంజీవరెడ్డిని పలకరించిన జగన్

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: భారత్ పాకిస్తాన్ ల మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో వీరమరణం పొందిన తెలుగు యుద్ధ వీరుడు, అగ్నివీర్ జవాన్ మురళి నాయక్ స్వగ్రామానికి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసి ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. మంగళవారం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లి తండాలో మురళి తల్లిదండ్రులను వైయస్ జగన్ పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం తిరిగి బెంగళూరుకి వెళ్తున్న సమయంలో గోరంట్ల రోడ్డు ప్రక్కన నిలబడి వున్న వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి తలమర్ల సంజీవరెడ్డి చూసి కాన్వాయ్ ని ఆపి మరీ పలకరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కాన్వాయ్ లో వెళుతున్న మాజీ సీఎం జగన్ నన్ను చూసి వాహనం ఆపి మరి పలకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పార్టీ అభివృద్ధికి ఇంకా కృషి చేయాలని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైయస్సార్సీపి యువజన విభాగాన్ని బలోపేతం చేసే దిశగా మరింత కష్టపడి పనిచేయాలని జగన్ సూచించినట్లు తెలిపారు.

# పనిచేయని ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడి రుణాల దరఖాస్తు వెబ్‌సైట్

**- ఈనెల 10 వరకు దరఖాస్తు గడువు ఉండగా... 8వ తేదీ నుంచే వెబ్‌సైట్ క్లోజ్**

**- దరఖాస్తు చేసుకోని జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఎస్సీ లబ్దిదారులు**

**- గడువు ఉందా... ముగిసిందా అనే సమాచారం ఇవ్వని ఎస్సీ రాష్ట్ర, జిల్లా కార్యాలయాల అధికారులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతి,యువకులకు స్వయం ఉపాధి రుణాల ధరఖాస్తు గడువు ముగియక ముందే సంబంధిత వెబ్ సైట్ పనిచేయకపోవడం తో జిల్లాలో అర్హులైన ఎస్సీ లబ్ధిదారులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజు నుంచి మే 10 వరకు సబ్సిడి రుణాల ధరఖాస్తు గడువు ఉన్నట్లు ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు పత్రిక ప్రకటన విడుద ల చేశారు. అయితే గడువు ముగియక ముందే మే 08 తేదీ నుంచే సబ్సిడి రుణాల కోసం ధరఖాస్తు వెబ్ సైట్ పని చేయడం లేదని...నెట్ సెంటర్లకు ధరఖాస్తు చేసుకునేందుకు వెళ్లితే అక్కడ నిర్వాహాకులు తెలియజేస్తున్నారని... ఎస్సీ కులాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు వాపోతున్నారు. ఆరు సంవత్సరాల తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ సబ్సిడి రుణాలు విడుదల చేయకపోవడంతో ఎస్సీ ప్రజలు, దళిత సంఘాలు ఎంతో ఆనందపడ్డారు. అయితే ఉన్న ఫలంగా వెబ్‌సైట్ క్లోజ్ కావడంతో ఎస్సీ లబ్ధిదారులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. దీనిపై రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయాలు, ఉన్నతాధికా రులు నుండి వెబ్‌సైట్ తిరిగి ఒపెన్ చేస్తారా, లేదా దరఖాస్తు గడువు ముగిసిందా ఎలాంటి ప్రకటన ఇవ్వకపోవడంతో జిల్లాలో ఎస్సీ ప్రజలు సబ్సిడి రుణాల ధరఖాస్తు వెబ్‌సైట్ ఓపెన్ అవుతుందేమో నని... మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రంలోని నెట్ సెంటర్లు చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సబ్సిడి రుణాలు ధరఖాస్తు పై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని జిల్లాలో దళిత సంఘాలు, ఎస్పీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సిబిఎస్ఈ 10వ తరగతి ఇంటర్ ఫలితాలలో

# మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల ప్రభంజనం





APRACHERLA PARTHIV REDDY
15/10/2023

అనంతపురం విద్య మేనేజర్ న్యూస్ : సి బి ఎస్ ఈ 10 వ తరగతి ఇంటర్ ఫలితాలలో మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. వందకు వందశాతం ఉత్తీర్ణతతో జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం లో నిలిచింది. ఇంటర్ లో చైత్ర అనే విద్యార్థిని 459/500 మార్కులతో , పదవ తరగతి లో పార్థీవ్ రెడ్డి 486 /500 మార్కులతో జిల్లా లో ప్రథమ స్థాయి లో నిలిచారు. ఈ సందర్భంగా ఎండీ కృష్ణ భరత్ మాట్లాడుతూ.. ఉన్నత విలువలతో నాణ్యమైన విద్యను అందిస్తూ నిత్య పరివేక్షణ తో ఉపాధ్యాయులు , తల్లిదండ్రుల సహకారం తో ఈ ప్రగతి ని సాధించామని గర్వంగా తెలుపుకుంటు న్నాము అని వివరించారు. కరస్పాండెంట్ కృష్ణ సమీరా మాట్లాడు తూ.. ఇలాంటి అత్యున్నత ఫలితాలను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల ను ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## సిపిఎం కార్యక్రమాల వార్తలను నిలిపివేస్తూ జర్నలిస్టుల నిర్ణయం..




హిందూపురం మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నిర్ణయించి మార్కెట్ ధరకు కేటాయించిన స్థలాన్ని సిపిఎం పార్టీ పేదల పేరుతో భూ కబ్జాలకు పాల్పడుతూ ఆ పార్టీ నాయకులు సోమవారం రోజు ఆ స్థలంలో సిపిఎం పార్టీకి చెందిన ఎర్రజెండా ఆవిష్కరించి జర్నలిస్టులకు అన్యాయం చేసే దిశగా ఆ పార్టీ నాయకుల తీరు చాలా బాధాకరమంటూ జర్నలిస్టులు హిందూపురం ప్రెస్ క్లబ్లో సమావేశమై ఆ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను కవరేజ్ చేయకుండా అలాగే వార్తలు రాయకుండా హిందూపురం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులందరూ ఏక నిర్ణయంతో హిందూపురం ప్రజానీకానికి ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు.సిపిఎం పార్టీకి సంబంధించిన వార్తలను పత్రికల్లో ప్రచురించకుండా, టీవీ ఛానల్లో ప్రసారం చేయకుండా ,వార్తలను నిలిపివేస్తూ హిందూపురం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తీర్మానించడం జరిగిందని తెలియజేస్తూ అలాగే పేదల పేరుతో సిపిఎం చేపట్టే అనవసరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకుండా ఉండాలని హిందూపురం పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. కావున ప్రజలు అందరు గమనించగలరని జర్నలిస్టు తెలియజేశారు.

# అమాత్య.. మావాడే! ఇచ్చేయండి!!

**- నివేదిక సర్వే లేకుండానే రికమండేషన్ - ఆ లెటర్ విలువ రూ,16కోట్లుపై మాటే**

**- ఏడాదిలోపే ఆ నేత మాటునా మేతలు ఒక్కొక్కటి వెలుగులోకి...**

**- కరువు జిల్లా ఆ నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా ఆ ప్రజాప్రతినిధి లీలలు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం, మే 13 మేజర్ న్యూస్ : అది తప్పని గతంలో అధికారులు సవాలక్ష ఆంక్షలతో అడ్డంకులు పెట్టారు. ఉత్త పుణ్యానికే గోరంత నష్టాన్ని కొండంతగా చూపించి అప్పటి ప్రభుత్వంలోనే రూ, కోట్లలో పరిహారం పొందేలా ప్రణాళికలు చేశారు. అయితే వారి ఆటలు సాగలేదు. ఓ మంచి నిజాయితీ అధికారి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని స్పష్టంగా నివేదిక పంపాడు. అదిగతం గడిచిపోయింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎందరో యువకులు యువ ఎమ్మెల్యేలుగా అడుగుపెట్టారు. వారిలో కొందరికి రాజకీయ పరిజ్ఞానం కొంత ఉంటే పరిసరాల పరిజ్ఞానం, చుట్టుపక్కల ఉన్న వారిలో మనవారు ఎవరు, పగ వారు ఎవరు అన్న అవగాహన లేక ఆ ముఖ్య నేతల రికమండేషన్ లెటర్లను సైతం దుర్వినియోగం చేస్తున్నారని అన్న విమర్శలు ఉన్నాయి. అలాంటిదే ఒకటి మేజర్ న్యూస్ కంటపడింది. కరువు జిల్లా అనంతలోని ఆ నియోజకవర్గంలో ఆ ప్రజా ప్రతినిధికి గెలిచిన ప్రారంభం నుండి మంచి పేరు ఉంది. అయితే ఆయన చుట్టూ ఉన్న ఆ కొందరు ఆయన్ను తప్పుదోవ పట్టిస్తున్నారా అన్న ఆరోపణలు లేకపోలేదు. ఇక అసలు విషయానికి వస్తే... ఓ రోడ్డు విషయంలో గతంలో ఓ అధికారి ఇది అక్రమం సక్రమం కాదంటూ ఆ పరిహారానికి వారు అనర్హులంటూ అడ్డుకట్ట వేశారు. అయితే ఈ విషయం తెలియని ఆ ప్రజాప్రతినిధి ఆ చోట సర్వే జరగకుండా అధికారులు నివేదిక ఇవ్వకుండానే అమాత్య మా వాడే ఇచ్చేయండి అంటూ తన రికమండేషన్ లెటర్ మీద ఆ శాఖ మంత్రికి రిఫర్ చేయడం వెనుక పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ విషయం హాట్ టాపిక్ గా ఆ నియోజకవర్గంలో చర్చించుకోవడం విశేషం. అసలు ఎవరా నేత ఆ నియోజకవర్గం ఏది, ఆ, రూ 16 కోట్ల పైబడిన మొత్తంలో ఆయన వాటా ఎంత అన్న విషయాలు మరిన్ని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ మరో కథనం లో వివరించే ప్రయత్నం చేస్తుంది.

# నసనకోట దుర్గమ్మ జాతర మహోత్సవం..

**నేటి నుంచి ఐదు రోజులపాటు కొనసాగునున్న జాతర...**

**60 సంవత్సరాల తర్వాత నిర్వహించనున్న జాతరపై స్పెషల్ స్టోరీ..**





**రామగిరి మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం నసనకోట ,వెంకటాపురం మరియు గంగంపల్లి గ్రామంలో కనివినీ ఎరుగని రీతిలో ఐదు రోజులపాటు శ్రీ నసనకోట దుర్గమ్మ జాతర మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ జాతర విశిష్టత ఏమిటంటే గతంలో అనగా సుమారు 60 సంవత్సరాల క్రితం దీన్ని నిర్వహించారని అక్కడి గ్రామ పెద్దలు తెలియజేశారు. తిరిగి 60 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్, టిడిపి సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు మరియు మూడు గ్రామాల ప్రజల పరిపూర్ణ సహాయ సహకారంతో ఈ జాతరను నిర్వహించనున్నారు. ఈ జాతర నేటి నుండి ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరగబోతోంది. ఈ జాతర మరొక విశిష్టత ఏమిటంటే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా ఆలయ నిర్మాణ పనులను తన చేతులతో నిర్వహించడం జరిగింది. శ్రీ దుర్గమ్మ జాతర మహోత్సవం జరుగు ఈ ఐదు రోజులు కలశార్చనలు, వేద పారాయణులు, దేవి శ్రోత పారాయణములు, ఇంద్రాక్షి మూలమంత్ర మాల స్తోత్ర పారాయణులు, మంత్రోక్షణం మధ్య హెూమాలు మరియు మంగళహారతులు తదితర వైదిక పూజా కార్యక్రమాలు జరుగుతాయని కార్యనిర్వహకులు రామ్మూర్తి నాయుడు తెలియజేశారు. రోజు వారి కార్యక్రమాలను చూసుకుంటే నేడు దుర్గమ్మ గుడి దగ్గర దుర్గమ్మ ముత్యాలమ్మ ఉత్సవ విగ్రహాలతో దుర్గంబ తలిపిరి దగ్గరకు చేరుకొని తదుపరి గంగ పూజా కార్యక్రమం మొదలవుతుంది. రెండవ రోజు దుర్గమ్మ ముత్యాలమ్మ ఉత్సవ విగ్రహాలను నసనకోట వెంకటాపురం గంగంపల్లి గ్రామాలలో ఊరేగించబడును. అలాగే మూడవరోజు శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం జరుగును . నాలుగవ రోజు అఖండ జ్యోతిని తీసుకొని నసనకోట, వెంకటాపురం గంగంపల్లి గ్రామాల ప్రజలు జ్యోతులు బోనాలతో శ్రీ దుర్గాంబకు సమర్పించడం జరుగుతుంది. అలాగే చివరి రోజు నసనకోట వెంకటాపురం గంగంపల్లి గ్రామాల ప్రజలు దుర్గంబకు తమ మొక్కులను తీర్చుకోవడం జరుగుతుంది. ఎన్నో సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న మూడు గ్రామాల ముగ్గురమ్మల మూలపుటమ్మ యొక్క జాతర యందు సమస్త ప్రజానీకం విశేష సంఖ్యలో బంధుమిత్ర ఆప్తులందరితో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులై కార్యక్రమమును దిగ్విజయం చేయవలసిందిగా అందరిని ప్రార్థిస్తున్నాము అని కార్యనిర్వహకులు రామ్మూర్తి నాయుడు మరియు నసనకోట వెంకటాపురం గంగంపల్లి గ్రామాల పెద్దలు మరియు ప్రజలు కోరుకున్నారు.

**జాతరను దిగ్విజయం చేయండి...**

**జాతర కార్యనిర్వహకులు రామ్మూర్తి నాయుడు**

65 సంవత్సరాల తర్వాత నసనకోట వెంకటాపురం గంగంపల్లి మూడు గ్రామాలు కలసి ఈ జాతర నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని , ఈ జాతర ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ మూడు గ్రామాల ప్రజల సహకారంతో వైభవంగా జరుపుకుంటున్నామని, నేటి నుంచి ఐదు రోజులపాటు ఈ జాతర జరుగుతుందని జాతర కార్యనిర్వహకులు కనకలపాటి రామ్మూర్తి నాయుడు తెలియజేశారు.

# ధర్మవరంలో మైనార్టీల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**-ముస్లింల అస్తిత్వానికి ఎక్కడ ప్రమాదం ఉన్నా..**

**అండగా నేనుంటా.. పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా ముస్లింల జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. ధర్మవరం నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ ముస్లింల అస్తిత్వానికి ప్రమాదం వచ్చినా.. అక్కడ నేను ఉంటానని పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం సమీపంలోని ఒక దాబాలో సోమవారం రాత్రి జరిగిన ఘటనకు సంబంధించి ఆయన స్పందించారు. కొందరు వ్యక్తులు దాదాఖలందర్ పై దురుసుగా వ్యవహరించారు. ఈ సంఘటన మీద రాత్రి వేళ ముస్లింలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ వెంటనే స్థానిక సీఐ,, డీఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరున్నా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అయితే ఈ విషయాన్ని కొందరు తప్పుదోవ పట్టిస్తున్న నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ స్పందించారు. ఈ విషయంలో పోలీసులను పూర్తి స్వేచ్ఛగా చర్యలు తీసుకోవాలని తాను కోరినట్లు వివరించారు. దీంతో పోలీసులు కూడా వెంటనే కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇవే కాకుండా ధర్మవరంలో ముస్లింలకు ఏ కష్టం వచ్చినా పరిటాల శ్రీరామ్ ముందుంటాడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కామతం కాటమయ్య, పరిషే సుధాకర్, నాగుర్హుస్సేన్, పురుషోత్తం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామ్ నాకు అండగా నిలిచారు : దాదా ఖలందర్**

సోమవారం రాత్రి మామిళ్ళపల్లి వద్ద ఉన్న డాబాలో తన పట్ల కొందరు వ్యక్తులు అనుచితంగా వ్యవహరించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మా స్నేహితులు నాకు అండగా నిలిచారు. అదే సమయంలో పరిటాల శ్రీరామ్ కూడా అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఫోన్ చేసి నాకు అండగా నిలిచారు. ఈ ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకునే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# గోరంట్లలో చోరీ

**బంగారం, వెండి వస్తువులు, సెల్ ఫోన్**

**తదితర వస్తువులు చోరీ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని రావి కుంట వద్దగల సంత రోడ్డులో ఉన్న అంగన్వాడీ టీచర్ గాండ్ల నాగ జ్యోతి ఇంటికి బీగాలు వేసి హైదరాబాదుకు వెళ్ళింది. ఉదయం వచ్చిచూడగా తలుపుకు వేసిన బీగాలు పగుల గొట్టి లోపలికి వెళ్ళి ఇంటిలోని బీరువాలను పగులకొట్టి బట్టలను చెల్లాచెదరు చేశారు. బీరువాలోని 4 తులాల బంగారు నగలతో పాటు అర్ధకేజి వెండి వసువులు, సెల్ ఫోన్, వాచ్ లతో పాటు లక్ష రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు సిఐ బోయ శేఖర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 20న సమ్మె

**- ఏఐటియుసి నాయకులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్ ను కమిషనర్ సతీష్ కుమార్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఈ నెల 20 తేదిన సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటున్నారని అదేవిధంగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా కార్మికులకు కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల జనాభాకు జనాభా అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, పెట్టుబడుదారులు ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చింది కార్మిక హక్కుల హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉంది కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కరణ్, మనీ, గజేంద్ర, మహేష్, బావక్క, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఇందిరానగర్, పీఆర్టీ, గీతానగర్ వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ మంగళవారం అకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాయల్లో రిజిస్టర్లు, రికార్డులు సరిగా మెయింటెన్ చేయడం లేదని, విధులకు సరిగా హాజరు కాకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇకపై ప్రతి రోజు సచివాలయాల తనిఖీ నిరంతరం చేపడుతానన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. వారినిసచివాలయాల చుట్టు తిప్పుకోరాదన్నారు.

# అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య



**ధర్మవరం మేజర్ న్యూస్:** అప్పుల తాళలేక ఓ చేనేత కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ రెడ్డప్ప, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోనిబాలాజీ నగర్కు చెందిన కె.చంద్రశేఖర్ (53) కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించారు. తుండేవాడు. అయితే నేసిన చీరకు గిట్టుబాటు ధర లబించలేదు. దీనితో పాటు కుటుంబ అవసరాలు పిల్లల చదువులకోసం, ముడిసరుకుల కోసం రూ.5 లక్షలు అప్పులు చేశాడు. వాటిని ఎలా తీర్చాలంటూ కుటుంబసభ్యులతో తరచూ అంటుండేవాడు. చివరికి అప్పులు తీర్చేమార్గంలేక ఇంటి కుటుంబసభ్యులు నిద్రిస్తుండగా చంద్రశేఖర్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఉదయం లేచి తలుపులు తీసి చూడగా చంద్రశేఖర్ ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో టూ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని మృతిని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు కేదార్, కుమార్తె శాంభవి ఉన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా వనితవాణి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి మంగళవారం బాధ్యతలు. ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మీకాం తరెడ్డి రెండునెలల క్రితంపదవీవిరమణ పొందారు. అప్పటి నుంచి మహాలక్ష్మీ ఇన్చార్జ్ ప్రిన్సిపల్‌గా కొనసాగుతోంది. ఈ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేస్తున్న వనితావాణి పదోన్నతిపై బాలికలజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాధ్యతలు. దీంతో కళాశాల అద్యాపకులు శుభకాంకాలు తెలిపారు.

# కుకే సుబ్రమణ్యం స్వామి ఆలయంలో పూజలు

**- జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకమధు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మేరకుఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్‌పై చేస్తున్న ధర్మయుద్ధంలో బారత సైనికులకు భగవంతుని ఆశీస్సులు, దైవబలం మెండుగా ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, అహుడా చైర్మన్ టీసీవరుణ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. కుకి సుబ్రమణ్యం స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధర్మయుద్ధంలో భారతదేశ విజయం సాధించాలని వేడుకలు నిర్వహిస్తున్నారు.

# మాజీ సీఎం పర్యటనలో రాంపురం వైసిపి నాయకులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సా ర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పెనుకొండ నియోజకవర్గం కళ్ళి తండా పర్యటనలో భాగంగా గోరంట్ల మండల పరిధిలోని కళ్ళి తండా గ్రామంలో వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శిలో భాగంగా మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు మంగళవారం పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మోటార్ బైకుల్లో బయలుదేరడం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమానికి రాంపురం పంచాయతీ నుంచి వైఎస్సార్సీపీ పెనుకొండ మండల కార్యదర్శి గోపాల్ రెడ్డి, నారాయణ, వెంకటేశులు, వార్డ్ మెంబర్ ఆంజనేయులు, రాజు, చిన్నఅంజి, రెడ్డప్ప, శ్రీరామ్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వచ్చిన ప్రతి ఒక్క వైఎస్సార్ పార్టీ కుటుంబ సభ్యునికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## హంద్రీనీవా కాలువను విస్తరించి నీరు ఇవ్వాలి...



కదిరి, మేజర్ న్యూస్ : అనంతపురం ఉమ్మడి జిల్లాలో హంద్రీనీవా కాలువను విస్తరింప చేసి వ్యవసాయ భూములకు నీరు అందించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కదిరి సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం కరువు సీమకు వరప్రసాదంగా ప్రకటించిన హంద్రీనీవా ద్వారా ఉమ్మడి జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు నీరు అందించి ఆయకట్టు గా మారుస్తామని చెప్పారని గుర్తు చేశారు. దశాబ్దాలు అవుతున్న హంద్రీనీవా వ్యవసాయానికి వరంగా మారలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న హంద్రీనీవా లక్ష్యం మాత్రం నేటికీ నెరవేర లేదన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేపట్టిందన్నారు. ఈ పనుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతాయన్నారు. కాలువను వెడల్పు చేసి పిల్ల కాలువలు ఏర్పాటు చేసి తద్వారా వ్యవసాయ భూములకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వి.వి రమణ, శివన్న, సాంబశివ, రామ్మోహన్, బాబ్జాన్, ముస్తాక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు



రొళ్ల మేజర్ న్యూస్: దేశ రక్షణలో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్.స్వగ్రామమైన సత్యసాయి జిల్లా పెనుగొండ శాసనసభ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన కళ్లి తండాకు వెళ్లి మురళి నాయక్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన.. మడకశిర నియోజకవర్గం.రొళ్ల జడ్పిటిసి, కుంచిటిగ సంఘం అధ్యక్షులు.బి, అనంతరాజు,వైసిపి సమన్వయకర్త, ఈరలకప్ప, న్యాయవాది, మూర్తి, గౌడనహళ్లి, మాలేగౌడ, మెలవాయి సర్పంచ్ రంగనాథ్,మంజునాథ్, తదితరులు.

## సీబీఎస్ఈ పది పరీక్ష ఫలితాల్లో జైన్ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ




కదిరి, మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా 2024-25 సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదల కావడం జరిగింది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణ సమీపంలోని బేరి పల్లి లో ఉన్న జైన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. భవిత 462/500, షగుఫ్తా సుల్తానా 454/500,సారా కౌసర్ 446/500, హర్షద్ 438/500, లాస్య ప్రియ 435/500 ఇలా నూరు శాతం అద్భుత ఫలితాలు మొదటి సంవత్సరం లోనే సాధించడం జరిగింది. అత్యుత్తమ ఫలితాలను అందించిన విద్యార్థులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర్, పాఠశాల సి. ఓ.ఓ. సాగర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## వాస్తు పండిట్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో భజన భక్తులకు చీరలు, పంచెల పంపిణీ

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పరిధిలోని పెనుగొండ పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద స్వామి ఆశ్రమంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి భజన భక్తాదులచే ఆశ్రమంలో ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భజనకు వచ్చిన భక్తాదులతో కలసి గురు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారికి చీరలు, పంచెలను వాస్తు పండిట్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.. ఈ భజన కార్యక్రమంలో భజన భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అసైన్డ్ భూములు కొనుగోలు చేశారా..?

# పాసు పుస్తకాలు చేయిస్తాం రండి..

అగళి మేజర్ న్యూస్: మండలంలో అసైన్డు భూములను క్రయవిక్రయాలు జరిపిన వారికి అగళి తాసిల్దార్ కార్యాలయంలో పాసు పుస్తకాలు చకచగా రెడీ అవుతున్నాయి. ఇటీవల జిల్లా అధికారులు మండలంలో పర్యటించి హెచ్ డి హళ్లి పంచాయతీలో సుమారు 2000 ఎకరాల బీడు భూములను గుర్తించి ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేస్తుందని ఆర్భాటం చేశారు. దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు పెద్ద భూస్వాములు రియాల్టర్లు, కర్ణాటక వాసులు పేదల దళితుల భూములపై కన్నేశారు. దళితుల భూములను గుర్తించి వారి ఇంట్లో ఆసుపత్రి ఖర్చులకు, వివాహాలకు,ఇతర ఇంటి అవసరాలకు వడ్డీలకు డబ్బులు ఇచ్చి తాకట్టుగా అసైన్ భూముల పై అగ్రిమెంట్లు రాయించుకున్నారు. ఇచ్చిన గడువు తీరిందని ఆ అగ్రిమెంట్ల మేరకు రెవిన్యూ అధికారుల అండదండలతో భూములను వారి పేరిట వన్ బి లను ఎక్కించుకొని పాసుబుక్కులను చేయించుకుంటున్నారు. ఇందుకు హెచ్‌డి హళ్లి విఆర్ఓ సహకరిస్తూ బాగా చేతినిండా సంపాదిస్తున్నారు. మూడు దశాబ్ద కాలంగా దళితులు ఆ భూములనే నమ్ముకుని సాగు చేసుకుంటూ పంటలు పండించి జీవిస్తున్నారు. వడ్డీ వ్యాపారస్తుల నుంచి తీసుకున్న డబ్బులును చెల్లించలేక జీవనాధారంగా ఉన్న కొంత భూమిని రియాల్టర్లు, కర్ణాటక వాసులు లాక్కెళు తున్నారు. ఈ భూమి తప్పితే మనకు వేరే భూమి లేదని పరిశ్రమలు రావడంతో తమ



భూములు కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడ్డాయని అగళి గ్రామానికి చెందిన రైతులు సన్న లింగప్ప రామలింగప్ప బూతన్న, నింగప్ప, జయమ్మ, హనుమంతురాయప్ప తదితరులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే హెచ్‌డి హళ్లి పంచాయతీలో వీఆర్వో దళితులకు చెందిన 30 మంది రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు మార్పు చేశారని దళితులు లబోదిబోమంటున్నారు. కావున ఉన్నతాధికారులైన జోక్యం చేసుకొని దళితుల భూముల పై ప్రత్యేక నిఘా ఉంచి దళితుల భూములను రియల్ టర్ల భారీ నుండి రక్షించాలని మండలంలోని దళితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాణిజ్య బెదరింపులకు కాల్పుల విరమణ ప్రకటించడం దురదృష్టకరం

### - కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



మడకశిర,మేజర్ న్యూస్ : వాణిజ్య బెదరింపులకు భారత ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించడం దురదృష్ట కరమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంను ఉగ్రవాదానికి నిలయమైన పాకిస్తాన్ తో సమానం చేయడానికి అమెరిక అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు చేయడం ఆమోద యోగ్యం కాదన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో ప్రజా స్వామ్యాన్ని హైపన్ చేయడం అన్యాయమని, అంతేకాక ప్రమాదకరమైనదని రఘువీరా రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛ గుమ్మగట్ట మండలం తీర్చిదిద్దుటకు వెళ్దాం

గుమ్మగట్ట మేజర్ న్యూస్: మంగళవారం గుమ్మగట్ట మండలం



కేంద్రంలో సిరిగేదొడ్డి గ్రామపంచాయతీ యందు గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా డోర్ టు డోర్ చెత్త సేకరణను తనిఖీ చేసి గ్రామ ప్రజలకు బిన్ బ్యాగ్ సిస్టంను అనగా తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందచేయు విధానమును పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ ఎంపీడీవో జయరాములు, మరియు పంచాయతీ కార్యదర్శి కె వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ సలహాదారుడు రేవన్న,సచివాలయ సిబ్బంది హాజరు కావడం జరిగినది.

## ఎస్సీ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

హిందూపురం మేజర్ న్యూస్: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లో భాగంగా ఎస్సీ మహిళా యువతులకు ఉచితంగా రెండు నెలల పాటు టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలోని ముక్కిడి పేటలో ఉన్న ఓల్డ్ ఎస్సీ హాస్టల్లో టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన ఎస్సీ మహిళా యువతులు పదవ తరగతి సర్టిఫికెట్,ఆధార్ కార్డు,రెండు పాస్ ఫోటోలు తీసుకొని దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. రెండు నెలల శిక్షణ పూర్తి అయిన అనంతరం ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగానికి సిఫార్స్ చేయడం జరుగుతుందన్నారు.

## అభాగ్యులకు సేవ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: మానవ సేవే.. మాధవ సేవ అంటూ కదిరి పట్టణానికి చెందిన ముసురు శ్రీనివాసులు పట్టణంలో మతిస్థి మితం లేని అభాగ్యులకు సేవ చేస్తున్నారు. శ్రీనివాసులు కులవృత్తి (మంగలి) కుటుం బాన్ని పోషించుకుం టున్నారు. పట్టణం లోని వివిధ ప్రాంతాల్లోని మతిస్థి మితం లేని అభా గ్యులకు గుండు , సేవింగ్ చేయడం జరుగుతుంది. మతిస్థిమితం లేని వారి అభాగ్యులకు సేవ చేయాలన్న కోరికతో తన వృత్తి తో సేవ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఎక్కడైనా అభాగ్యులు ఉంటే వారందరికీ మా కులవృత్తి ద్వారా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామం లో నివాసం ఉంటున్న నసనకోట ఉదయ చంద్రిక అనే బాలిక అదృశ్యం కావడంపై పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న తెలిపారు. ఈమె వయసు 17 సంవత్సరాలనీ ఇటీవలే పదవ తరగతి పాస్ అయిందని తన ఇంటి వద్ద తల్లిదండ్రులతో పాటు ఉంటూ 11వ తేదీన రాత్రి ప్రశాంతి గ్రామంలోని ఇంటి వద్ద నుండి ఎవ్వరికి తెలపకుండా వెళ్ళిపోయి కనిపించలేదని వీరి తల్లిదండ్రులు శేషాద్రి ,అరుణ ఫిర్యాదు మేరకు పుట్టపర్తి రూరల్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ ఈమె ఆచూకీ తెలిసినవారు పుట్టపర్తి రూరల్ ఎస్సై నెంబర్ 9440 796839 ఫోన్ చేయగలరని తెలిపారు.

## బాలల హక్కు బాలల రక్షణ అందరి బాధ్యత

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని హిర్దే హల్ గ్రామంలో మంగళ వారం అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి టీచర్ మంజుల ఆధ్వర్యంలో బాలల హక్కు మరియు బాలల రక్షణ గురించి కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు విద్యా హక్కు జీవించే హక్కు మొదలగు హక్కుల గురించి తెలియజేస్తూ వాళ్ళు ఎలా రక్షణ పొందాలి తెలియపరిచారు ఆరోగ్య పరమైన విషయాలు రక్తహీనత ఆరోగ్య సమస్యలు గురించి తెలియజేశారు మండలం లో ఇతర గ్రామాలలో అంగన్వాడి కేంద్రంలో బాలల హక్కు మరియు బాలల సంరక్షణ గురించి కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో యం. ఎస్. కె.పుష్పవతి అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ కిశోర్ బాలికలు ఇతరులు పాల్గొన్నారు.



# నేర పరిశోధనలో ఫోరెన్సిక్ ఆధారాలే కీలకం : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో " ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ " పై ఒకరోజు వర్క్ షాప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహనకు ఫోరెన్సిక్ నిపుణులచే ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ టెక్నాలజీ ఊపందుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమైన కేసుల దర్యాప్తునకు నేర పరిశోధనలో సేకరించిన ఫోరెన్సిక్ ఆధారాలే ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ వి.రత్న దర్యాప్తు అధికారులకు సూచించారు. పోలీసు అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని దర్యాప్తు పద్ధతులపై లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోరెన్సిక్ శిక్షణ వల్ల ఆధారాల విలువలపై స్పష్టత కలిగి, నేర విచారణను బలపర్చే శక్తి లభిస్తుంది అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లాలో నేర విచారణ ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. మారుతున్న పరిస్థితులు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో కేసులు దర్యాప్తు ఉండాలని ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ,తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫోరెన్సిక్ నిపుణులు తెలియజేశారు. అధికారులు, దర్యాప్తు సమయంలో వారికి ఎదురయ్యే సందేహాలను నిపుణులతో నివృత్తి చేసుకున్నారు. అనంతపురం ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ ఫోరెన్సిక్ సైంటిఫిక్ ఆఫీసర్ కుల్లాయమ్మ , అశోక్ కుమార్ , మంగళగిరి నుంచి వచ్చిన ఎఫ్ ఎస్ ఎల్ సైంటిఫిక్ అసిస్టెంట్స్ మురళీ, వెంకటేశ్వరరావులు విలువైన సలహాలు/ సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫోరెన్సిక్ నిపుణులు కు శాలువాతో సత్కరించి జ్ఞాపి కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ విజయ్ కుమార్ , ట్రైనీ డిఎస్పి ఉదయ పావని , డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు ,ఫింగర్ ప్రింట్ ఎస్ఐ అనిల్ కుమార్ జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, ఎ ఎస్ ఐ లు ,సిబ్బంది, సైబర్ విభాగం, ఐటి కోర్ టీం, ఫింగర్ ప్రింట్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# యువతకు ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళా - ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి.
- మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యంపెంపొందించుకోవాలి శ మంత్రి సవిత



**పెనుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పెనుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మెగా జాబ్ మేళాను ప్రారభించిన మంత్రి సవితమ్మ. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ ,ఐటీఐ, డిప్లొమా ,డిగ్రీ , బీటెక్ ఎంబీఏ, ఎంసిఏ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉన్నారని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. సుమారు 50 కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేం దుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాల న్నారు. వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు.రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొన్నారు.



## పరిశ్రమలతోనే ఉపాధి అవకాశాలు..

### ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పుట్టపర్తి మండలంలోని కప్పలబండ సమీపంలో ఏపిఐఐసి ఆధ్వర్యంలో సూక్ష్మ ,చిన్న మధ్యతర పరిశ్రమలవాడను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ పుట్టపర్తి సమీపంలోని కప్పలబండ పారిశ్రామికవాడలో 104 ఎకరాలలో రూ 154 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పరిశ్రమలు రావడం వల్ల ఉద్యోగ అవకాశాలతో పాటు ఆదాయ రంగం పెరిగి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పుట్టపర్తి పారిశ్రామికవాడ ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇక్కడ ఉన్న పారిశ్రామిక వేత్తలు చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో కప్పలబండ వద్ద 104 ఎకరాలు సేకరించి పారిశ్రామిక వార్డును ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో పారిశ్రామిక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో పారిశ్రామికవాడను అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నారన్నారు.ప్రతి ఒక్కరు ఉత్పత్తి రంగాన్ని ఏర్పాటు చేసుకొని ఆదాయ మార్గం వైపు పయనించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ పరిశ్రమలు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెంది ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ పారిశ్రామిక వేత్తలు కావాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి సమీపంలో కప్పల బండ ప్రాంతంలో పారిశ్రామిక వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రూ.16.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### - ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కదిరి నియోజకవర్గం లోని 18 మంది బాధితులకు ఆర్థిక సాయం ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మంజూరు చేయించారు. మంగళవారం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నందు బాధితులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అందజేశారు. ఓవైపు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తూ.. మరోవైపు బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కుల పంపిణీ చేస్తూ కుటుంబాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదుకోవడం జరుగుతుంది. కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన చెక్కులు మంజూరైన లబ్ధిదారుల వివరాలు. అశోక్ కుమార్ రూ. 40,000, పి.నిర్మల రూ.1,62, 000, బి.తులసమ్మ రూ. 1,01,000, టి. ఫౌజాన్ రూ.59,995,కోటిరెడ్డి రూ. 2,28,323లు, బి. రసిక రూ.25,584, ఎస్. గౌతమి రూ. 30,227,ఆర్. నారాయణ. రూ. 41,200, పి.అమీర్ రూ. 40,000 , వి. ఖాదర్ వలి రూ. 80,250, కే. రోహిత రూ. 3,99,734,వి.నాగేశ్వర రూ. 60,000, జి. రవిశేఖర్ రెడ్డి రూ. 33,000, ఓ. పద్మావతమ్మ రూ. 61,572, నస్రుద్దీన్ ఖాన్ రూ. 67,941, వై. చిన్నయ్య రూ. 60,786, సి.లక్ష్మయ్య రూ. 35,600 , జి. కృష్ణారెడ్డి రూ. 1,05,452 లు చొప్పున మొత్తం. 16,32,664 చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బాధితులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేయగా.. వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పెనుగొండ బాబయ్య దర్గాను దర్శించిన నగర మేయర్

### - దేశంలో శాంతి నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పెనుకొండ బాబా ఫక్రుద్దీన్ దర్గాను అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం సందర్శించారు. ఈ సందర్భంగా పెనుగొండ బాబా ఫక్రుద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలను ఆయన నిర్వహించారు. దేశంలో శాంతి నెలకొని ఉండాలని, దేశంలోని ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక దువాను నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బాబా ఫక్రుద్దీన్ దర్గాలో ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు మహోత్సవం లో తాను పాల్గొంటానని ఆయన తెలిపారు. అత్యంత పురాతనమైన ఈ దర్గాలో ఎంతో విశిష్టత ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇసాక్ మదిని, అనిల్ కుమార్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్ల శీనా పాల్గొన్నారు.

## శేషవాహనంలో ఊరేగిన ప్రసన్న వేంకటేశ్వరుడు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణములో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవములలో భాగంగా మంగళవారం శేష వాహనోత్సవ ములో స్వామి వారు ఊరేగారు. ఈ ఊరేగింపు దేవాలయం నుండి తేరువీధి ,వినాయక సర్కిల్ , బళ్ళారి బస్టాండ్ మీదుగా మార్కండేయ స్వామి దేవస్థానం వరకు జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమంలో కుర్నిశెట్టి, స్వకుళ సాలి, ఆర్.ఎస్.ఎస్., స్మార్ట్ ఫ్రెండ్స్ గ్రూపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కురువ సంఘం నాయకుడు మల్లికార్జునకు పుత్రవియోగం

### - గ్రామంలో విషాద ఛాయలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మలక వేముల క్రాస్ కు చెందిన కురవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం నాయకుడు బండి మల్లికార్జున కుమారుడు బండి రూపేంద్ర (21) మంగళవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు అదుపుతప్పి మిద్దె పై నుండి క్రింద పడి మృతి చెందాడు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మలక వేముల క్రాస్ చెందిన మల్లికార్జున దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె కాగా కుమారుడు రూపేంద్ర పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో బీటెక్ మూడో సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడని, గత కొద్దిరోజులుగా అతని తల్లి అనా రోగ్యంతో బాధపడుతుండగా ఇంటి వద్ద ఉంటూ తల్లికి సపర్యలు చేసుకుంటూ ఇంట్లోనే ఉన్నాడని సోమవారం రాత్రి మిద్దెపై నిద్రిస్తుండగా తెల్లవారుజామున వర్షం కురవడంతో కిందికి వస్తున్న సమయంలో అదుపుతప్పి మిద్దె పైనుండి క్రిందికి పడడంతో తలకు తీవ్ర గాయమై మృతి మృతి చెందాడు. సమాచారం అందుకున్న కురవ సంఘం నాయకులు, కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు.

## గుర్తుతెలియని మహిళ ఉరేసుకుని ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ పరిధిలో ఒకటవ నంబర్ ప్లాట్ ఫామ్ సమీపంలో ఉన్న పోస్టల్ పార్సిల్ ఆఫీస్ వెనుక భాగంలో చెట్టుకు ఉరేసుకుని గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించారు. తొలిత విషయాన్ని స్థానిక రైల్వే పోలీసులకు అందించారు. దీంతో వారు సమాచారాన్ని 3 టౌన్ పోలీస్ స్టేషన్ అందించి సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఆమెను హత్య చేశారా అనే అనుమానం కూడా వ్యక్తం అవుతుంది. 30 నుంచి 40 ఏళ్లలోపు ఉన్న మహిళగా గుర్తించారు. ఆమె ఎరుపు కలర్ బ్లౌజ్, బ్లూ కలర్ చీర ధరించి ఉందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### - ఐదు మంది అరెస్ట్ - రూ. 37,210 నగదు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని చుక్కలూరు ప్రాంతంలో నల్లబండల పరిశ్రమ దగ్గరలో చెట్ల పొదల్లో పేకాట ఆడుతున్న ఐదు మందిని ఎస్సై కాటయ్య, టౌన్ ఎస్సై గౌస్ తన సిబ్బందితో కలిసి అరెస్టు చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. అలాగే వారి వద్ద నుండి రూ. 37,210 నగదు, 52 పేక ముక్కలను,5మొబైల్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేద్దాం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో సిఐటియు నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు వివి రమణ, రామిరెడ్డి మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరసిస్తూ 20 తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కుళ్లాయప్ప ఆశీర్వాదమ్మ పిలుపు నిచ్చారు. అదేవిధంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక లేబర్ కోడ్ తెచ్చిందని కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు కరణ నిలిపివేయాలని సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్ల పరిష్కారానికి ఈనెల మే 20న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వ దమ్మ, బషీర, రైతు సంఘం శ్రీనివాసులు, అంజినప్ప, భావన్న, స్టాక్ పాయింట్ అమాలి, నారాయణ స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కక్కలపల్లి కాలనీకి చెందిన వడ్డే నందిని (18) అనే వివాహిత ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఆమె సోమవారం ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వారి కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం ఆమెను ఆసుపత్రికి తరలించారు ఆమె నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేశభద్రత, సైనికుల సంక్షేమం, శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు

### - ఘనంగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 59వ సర్వసభ్య సమావేశం





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత్ పాకిస్తాన్ ఉద్రిక్త పరిస్థితుల్లో నేపథ్యంలో దేశ భద్రత, సైనికుల సంక్షేమం, శాంతి నెలకొల్పాలని రాచానుపల్లి లోని ఏసు కృప మందిరంలో మంగళవారం నిర్వహించిన 59వ అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు హాజరైన రెవ గాలి గంగరాజు (ది బైబిల్ ఫౌండేషన్- తిరుపతి), మినిస్ట్రీస్ గురించి అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు వివరించారు. ముఖ్య ప్రసంగీకులు సేవకుడు సరి చేసుకోవలసిన ఏడు విషయాల గురించి వివరించారు. సేవకుడు తొలిత తన బలహీనతలను గుర్తుపట్టాలన్నారు.ప్రార్థన జీవితాన్ని పెంచుకోవాల న్నారు. కుటుంబ ప్రార్థన కలిగి ఉండాలని, మన బలహీనతలను బట్టిగాక దేవున్ని బట్టి ధైర్యం తెచ్చుకోవాలన్నారు. సేవకుడు తొలుత ఇంటిని సరిచేసుకుని అప్పుడు సంఘమును సరి చేయాలన్నారు. సాతాను పై సేవకుడు యుద్ధము, దేవుని యుద్ధ ఉపకరణములు మనం ధరించుకోవాలన్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ప్రకాష్ బాబు సేవకుడు ఉత్తమమైన దానిని ఎన్నుకోవాలని వివరించారు. తరువాత గౌరవ అధ్యక్షులు బందెల రాజు బైబిల్ మిషన్ ఏపో సేవకుడు దేవునితో గడపాలనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు చల్లా కిషోర్ చౌదరి కళ్యాణదుర్గం, వైపి బాబు గుత్తి, , పాస్టర్ శామ్ సన్ నాయక్ అనంతపురం, పాస్టర్ గిద్యోన్ గుంతకల్లు, పాస్టర్ వీరేష్ రాయదుర్గం, తరువాత కమిటీ సభ్యులు పాస్టర్ జీవన్ బాబు, పాస్టర్ మనసే,పాస్టర్ జాషువా జహంగీర్, పాస్టర్ శాంత వర్ధన్, పాస్టర్ విజయ్ సింహ్ హాజరయ్యారు. అనంతరం ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ గాలి గంగరాజుని సత్కరించారు. అనంతపురం పాస్టర్ శాంత రాజ్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో రూ .6వేల ఆర్థిక సహాయం కమిటీ తరఫున అందజేశారు. ముగింపు ప్రార్థన గౌరవ అధ్యక్షులు బందెల రాజు చేయగా ఆశీర్వాదము పాస్టర్ నెహెమ్యా నాగరాజు ఇచ్చారు. అనంతరం సేవకులు అందరికీ ప్రేమ విందు తో సమావేశం ముగిసింది.

## వివాహానికి నిత్య సురభి చేయూత..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి ఉరవకొండకు చెందిన ఓ యువకుడి వివాహానికి 10000 విలువచేసే నిత్య వసర సరుకులను అందజేశారు. ట్రస్ట్ సభ్యులు అనురాధ పుట్టిన రోజు, అదే విధంగా హెబ్లీ ఎయిర్పోర్ట్ డీజీఎం ఆర్ శ్రీనివాసులు సతీమణి కళ్యాణ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా పెళ్లి కుమారుడి తల్లి వరలక్ష్మికి ఈ సహాయం అందజేసినట్లు చైర్పర్సన్ నిర్మల మురళి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వలాభమే ధ్యేయం..



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, డి.హీరేహాళ్ మండలం సోమలాపురం గ్రామ రైల్వే స్టేషన్ లో ముడి ఇనుము లోడింగ్, అన్ లోడింగ్ చేయడంలో భాగంగా విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. పక్కనే సుమారు 400 మంది విద్యార్థులు చదివే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. ఈ కాలుష్య ప్రభావంతో విద్యార్థులకు ప్రాణ సంకటం ఏర్పడింది. అయినా ముడి ఇనుము ఫ్యాక్టరీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న వారు స్వలాభ మే మా ధ్యేయం, విద్యార్థుల ఆరోగ్యంతో మాకేంటి సంబంధం అనే రీతిలో వ్యవహరిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇంచార్జి చిందనూరు నాగరాజు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రైల్వే వ్యాగన్లలో ముడి ఇనుమును తెచ్చి, సోమలాపురంలో అన్ లోడింగ్ చేస్తున్నారని తెలిపారు. అక్కడి నుండి అనునిత్యం ట్రిప్పర్లలో ఐరన్ ఓర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో విపరీతమైన దుమ్ము, ధూళి వ్యాప్తి చెందుతోంది. ఆ కాలుష్యం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా.. అధికారులు గాని, అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు గాని స్పందించకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే బహుజన సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ముడి ఇనుము తరలించే ప్రదేశాన్ని మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులతో కలిసి ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## 20న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

కూడేరు. మేజర్ న్యూస్ :వ్యవసాయ కార్మికులు,రైతు, కౌలు రైతు రుణాలను రద్దు చేయాలని,ఉపాధి హామీని నిర్వీర్యం చేసి నీరుగార్చే చర్యలను వ్యతిరేకించాలని, ఉపాధి లో 200 పని దినాలు కల్పించి,రోజు కూలీ 700 రూపాయలు ఇవ్వాలని, ప్రతి ఉపాధి కూలీకి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఉపాధి భృతి కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,మే 20 న దేశం లోని అన్ని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపును గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెరుగుసంగప్ప.లు మాట్లాడుతూ. కేంద్రంలో 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పొట్ట కొట్టే విధంగా పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో తిరోగమన సంస్కరణలు, విధానాలు అనుసరించడం చాలా దారుణమన్నారు.గత శతబ్ద కాలంగా కార్మికులు సాధించుకున్న చట్టాలన్నీ రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశ పెట్టింది. వాటిని నిర్బంధంగా అమలు జరపాలనే కేంద్ర ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు వ్యతిరేకంగా,మరియు రైతు నల్ల చట్టాలను రద్దుపరచి, మద్దతు ధర కల్పించాలని, ఉపాధి హామీని కాపాడాలని, ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలీ 700 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్ లో 4 లక్షల 60 వేల కోట్లరూపాయలు ఉపాధి హామీకి కేటాయించాలని,ఉపాధి హామీని ఎత్తివేయాలనే కుట్రలను చేస్తూ, అనేక కొత్త జి ఓ లను తెస్తూ వ్యవసాయ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని,ఈ అంశాలు అన్నింటిపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారాలు ముమ్మరం చేసి సమ్మె కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాలూకు అధ్యక్షులు మలరాయుడు. నాయకులు శ్రీరాములు. మంచినీళ్ల వరప్రసాద్ పాల్గొన్నారు.





## పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి జనసేన నాయకుల ప్రత్యేక పూజలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత ఆర్మీకి.. దేశ ప్రధాని మోడీకి ఆ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలన్న సంకల్పంతో జనసేన రాష్ట్ర అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి సి వరుణ్ సూచనలతో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన నాయకులు విశ్వనాథ్, ఆకుల అశోక్, మహిళ నాయకురాలు శైలజ శరణ్య మాట్లాడుతూ... భారత దేశ సైన్యానికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అనంతరం శ్రీ భక్త రామాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. పంపనూరు గోశాలలో గో సేవ చేశారు. కార్యక్రమంలో శ్రీమంత్, రవి కిరణ్, సాయి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలలో అసంబద్ధ విషయాలను పరిష్కరించాలి..

### – పిఆర్‌టియు డిమాండ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలలో అనేక అంశాల అసంబద్ధంగా ఉన్నాయని వాటిని పరిష్కరించి సీనియార్టీ జాబితాలను, వికలాంగుల ధ్రువీకరణ పత్రాల వివరాలను, గతంలో ప్రిఫరెన్షియల్ కేటగిరి ఉపయోగించుకున్న వారి వివరాలను, సర్దుబాటు ప్రక్రియలో ఎఫెక్ట్ అయిన ఉపాధ్యాయుల వివరాలను , నూతనంగా అప్గ్రేడ్ అవుతున్న పాఠశాల వివరాలను ప్రకటించాలని పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి, సత్యసాయి జిల్లా పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి టి. చంద్రశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ని కలిసి పై అంశములు పరిశీలించి ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని కోరారు.

## రథోత్సవానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్‌కు ఆహ్వానం

### – ఆలయ ఈఓ సాకే రమేష్ బాబు



కూడేరు మేజర్ న్యూస్ : పెన్నోబులం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవానికి శనివారం జరిగే ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ కు పెన్నోబలం ఆలయ ఈవో సాకే రమేష్ బాబు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించాడు.

## సోమిరెడ్డి పల్లె అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని సోమిరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం కిషో నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బాల్య వివాహాలు, వలన కలిగే దుష్ట ప్రభా వాలు, విద్య నైపుణ్యం, ఎదుగు దల, పోటీ తత్వం, వ్యక్తిగత, శుభ్రత, వంటి అలాగే 13 నుంచి 18 సంవత్స రాల పిల్లలకు తల్లిదండ్రులకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకుంటే వచ్చే ప్రమాదాలు పిల్లల భవిష్యత్తు గురించి చదువుకునే సమయంలో వచ్చే సమస్యలు యుక్త వయసులో పిల్లలు ఎలా ఎదుర్కోవాలని, యుక్త వయసు పిల్లలు 18 సంవత్సరాల తర్వాత పెళ్లి చేసుకో వాలని,12 అంశాలపై అంగన్వాడి కేంద్ర ఆవరణంలో ఉన్న బాలికలకు విపులంగా అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎస్కే ఉషశ్రీ, ఏఎన్ఎం కామాక్షి, అంగన్వాడి కార్యకర్తలు సోమి రెడ్డిపల్లి అంగన్వాడీ కార్యకర్త శివమ్మ, మంజుల,



శైలజ, సుజాత, రత్నమ్మ, పిల్లలు, గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.